# GOVERNMENT DEGREE COLLEGE, PUTTUR

## ACTIVITIES (2018-2019)

| S.No. | Title of the Activity | Date (s) |
|---|---|---|
| 1 | International Day of Yoga | 21-06-2018 |
| 2 | International Day against Drug Abuse And Illcit Trafficking | 26-06-2018 |
| 3 | Padasevekhuzu (Srivari) | 30-07-2018 |
| 4. | Campus Cleaning Programme | 01-08-2018 |
| 5 | Jnana Bheri Programme<br>Workshop on Global Competitiveness for Capacity building at S.V. U, Tharakama Stadium, Tirupati | 03rd 04th Aug. 2018 |
| 6 | Independence Day Celebration | 15-08-2018 |
| 7 | Vanam – Manam Programme | 15-08-2018 |
| 8 | Free Medical Camp | 21-08-2018 |
| 9 | Kerala Flood Donation | 21-08-2018 |
| 10 | Blood Donation Camp | 11-09-2018 |
| 11 | Kishori Vikasam | 15-09-2018 |
| 12 | NSS Day celebrations | 24-09-2018 |
| 13 | Special Camp programme at kalyana puram(SC colony ) | 24-09-2018 to 30-09-2018 |
| 14 | Pre R D Selection | 08-11-2018 |
| 15 | AIDS day | 01-12-2018 |
| 16 | NSS Youth festival | 10-12-2018 |
| 17 | National Voter Day | 25-01-2019 |
| 18 | Republic Day | 26-01-2019 |
| 19 | College Day | 16-03-2019 |

The NSS wing (2 Units) of the College conducted the following activities during the academic year 2018-2019.

1. **International Day of Yoga:**

On 21-06-2018 International Day of Yoga was celebrated. Nearly 100 N.S.S volunteers participated and performed different Aasanas. NSS volunteers played a major role in making the occasion a grand success. The Principal, Members of Teaching and Non-Teaching also participated in the programme.







Govt. Degree College, Puttur, Chittoor Dist.

Yoga Day (21.06.2018)

శుక్రవారం 22 జూన్ 2018

నగరి

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**వడమాలపేట, న్యూస్‌టుడే:** రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక రుగ్మతలు తొలగించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా చేయడం వల్ల ఏకాగ్రతతో పాటు ఆరోగ్యంగా ఉండగలమని తెలిపారు. కార్యక్రమంలో ఓం శాంతి బ్రహ్మకుమారిలు లక్ష్మీబాయి, అధ్యాపకులు పాల్గొన్నారు.







వసతి గృహంలో యోగా చేస్తున్న ఎంపీపీ, ఎంఈవో, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, శ్రీవిద్య డీఈడీ కళాశాలలో..

# యోగాతో ఆనందమయ జీవితం సాధ్యం

● ఎంపీపీ మాధవయ్య

**పుత్తూరు,న్యూస్‌టుడే:** యోగాతో ఆనందమయ జీవితం పొందవచ్చని పుత్తూరు ఎంపీపీ మాధవయ్య పేర్కొన్నారు. గురువారం పుత్తూరు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వద్ద విద్యాశాఖ ఆధ్వర్యంలో నాల్గవ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. మారిన ఆహారపు అలవాట్లు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్నాయన్నారు. సరైన వ్యాయామం లేమి వల్ల పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు తెలియజేశారు. ఎంఈవో తిరుమలరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి యోగా అలవర్చుకుంటే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లవచ్చన్నారు. యోగా గురువు సుబ్రమణ్యం మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం, ఒత్తిడి, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు తదితర వాటిని పూర్తిగా నయచేసుకోచ్చన్నారు. ఈ సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వివేకానంద, శ్రీవిద్య డీఈడీ కళాశాలల్లో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ డాక్టర్ సుధాకర్, వివేకానంద పాఠశాల కరస్పాడెంట్ సదాశివం, శ్రీవిద్య కళాశాల కరస్పాడెంట్ ఉమామహేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

2. **International Day against Drug Abuse And Illcit Trafficking:**

International Day against Drug Abuse and Illcit Trafficking Programme was conducted for the awareness of the students on 26th june 2018. Dept.of Police ,Principal,N S S P O ,other faculty members and students were participated in the programme and rally also were conmducted.






# Govt. Degree College, Puttur, Chittoor Dist.

International Day Against Drug abuse & Illicit Trafficking 25-06-2018

ఆంధ్రజ్యోతి

## మత్తుకు బానిసైతే జీవితాలు చిత్తే




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజశేఖర్

పుత్తూరు రూరల్, జూన్ 25 : మత్తుకు బానిసలైతే జీవితాలు చిత్తైపోతాయని పుత్తూరు ఎక్సైజ్ ఎస్‌ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన సోమవారం మత్తు పదార్థాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన శారీరక, మానసిక ధృడత్వం కోల్పోతామన్నారు. మత్తు పదార్థాలను వినియోగించడం, విక్రయించడం తీవ్రమైన నేరమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వలన సురక్షితమైన ప్రయాణం చేయవచ్చన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ట్రైనీ ఎస్‌ఐ ఇంద్రజిత్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పీసీలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

## మత్తు పదార్థాల జోలికెళ్లొద్దు




మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్‌ఐ రాజశేఖర్

పుత్తూరు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ సహదేవ సూచించారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల నాడీమండలం నిస్తేజంగా మారి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఎస్‌ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగించినా, రవాణా చేసినా తీవ్రమైన నేరంగా పరిగణిస్తామన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై కుటుంబపరంగా, సామాజికంగా దూరం కావాల్సి వస్తుందన్నారు. ట్రైనీ ఎస్‌ఐ ఇంద్రజిత్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

## 3. Padasevakuzhu:

On 30-07-2018 Padasevakuzhu was done under the leadership of Dr. M. Aruna Kumari, NSS P.O. Unit – II for Pilgrims of Tirumala foot walkers in 13th Medical Camp at T.T.D. Kalyana Mandapam, Narayanavanam. In this process our NSS volunteers massaged feet of number of Pilgrims. The Medical Camp organizers prized our NSS volunteers and NSS P.O. for their efficient seva to the pilgrims.





**4. Campus Cleaning Programme:**

On 1-08-2018 the N.S.S units of our college conducted campus cleaning programme, several times on a regular basis. Thorny bushes in and around the college buildings including the college play ground. Weeds were rooted out, garbage was lifted from the college premises. The college roof tops which were littered with dry leaves were cleaned; class room, verandas and departments have been cleaned from time to time.







**5. Jnanabheri Programme:**

"Jnanabheri Programme" enables to build Communication Skills, Critical Thinking and Problem Solving Skills& Management Skills .

The students from Govt.Degree College,Puttur and NSS programme officer Dr.M.Arunakumari participated in workshop on Global Competitiveness from 3-08-2018 to 4-08-2018.






## 6. Independence Day Celebration:


Our volunteers played a key role in celebrating the Independence Day in the college. After hoisting the National flag, Principal Dr. K.Krishnaiah delivered a key note address to mark the occasion. Prizes were distributed to the winners in different competitions conducted for the occasion. Some of our volunteers recited N.S.S songs. Our volunteers contributed their might in the smooth conducting of the celebration and in maintaining discipline on the campus during the occasion.


ప్రభుత్వ డిగ్రీ కళాశాల
" NOT ME , BUT YOU "
PUTTUR - Chittoor District



Date:- 15/08/2018

# GOVT. DEGREE COLLEGE
# PUTTUR
## 72nd INDEPENDENCE DAY CELEBRATIONS



పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య,

## 7. Vanam - Manam Programme:

Vanam-Manam programme was conducted 15-08-2018 on grand scale Principal, NSS Programme officers, NSS Volunteers, Teaching & Non-Teaching staff were participated and planted 100 saplings in the college premises.






## 8. Free Medical Camp:

Medical camp for NSS volunteers & students were conducted on 21-08-2018 on a large scale. Eye checkup, dental checkup, Blood grouping and General checkup were done by Medical officer ophthalmologist, Dentist, Principal Dr. K Krishnaiah, NSS Programme officer, teaching and Non-Teaching staff were participated in this programme.






# Govt. Degree College, Puttur, Chittoor Dist.

## Free Medical Eye Camp 21-08-2018

### సమతుల్య ఆహారంతో సమస్యలు దూరం

**పుత్తూరు, న్యూస్‌టుడే:** సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కంటి సమస్యలు ఉత్పనమయ్యే పరిస్థితి ఉండదని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ అరుందతి పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాపాలీ హనుమా కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఏ విటమిన్ అధికంగా ఉన్న పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు వంటి తీసుకోవడంవల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తరచూ కంటి పరీక్షలు చేయించుకుని తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చన్నారు. 143 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. నిరుపేద విద్యార్థులకు కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ అరుణకుమారి, సుబ్బారెడ్డి, డీఆర్‌సీ కో-ఆర్డినేటర్ నరసింహులు, అధ్యాపకులు డాక్టర్ స్వాతి, భాస్కర్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.




కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

### పుత్తూరులో కంటి వైద్య శిబిరం

పుత్తూరురూరల్, ఆగస్టు 21: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవజీవన్ కంటి వైద్యశాల వైద్యురాలు అరుంధతి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి.. అవసరమైన కంటి చుక్కలను ఉచితంగా అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ అరుణకుమారి, అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**9. Keral Flood Donations:**

From the National Service scheme wing of Govt Degree College Puttur, NSS volunteers collected donations for the victims of Kerala floods.






## డీఈఈ సెట్ కౌన్సెలింగ్‌కు 155 మంది

కార్వేటినగరం, న్యూస్‌టుడే: డీఈఈ సెట్-2018 రెండో విడత కౌన్సెలింగ్‌కు 155 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రధానాచార్యులు రంగారెడ్డి సోమవారం తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థుల అసలు ధ్రువపత్రాలను పరిశీలించి అర్హులైన వారికి ఆయా డీఈడీ కళాశాలల్లో ప్రవేశానికి అనుమతి పత్రాలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. అనుమతి పత్రాలు పొందిన అభ్యర్థులు ఆయా కళాశాలల్లో వెంటనే అందజేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు గంగిరెడ్డి, ఉమాశంకర్, సుధీర్, ప్రభాకర్‌రెడ్డి, దశరథుడు, తదితరులు పాల్గొన్నారు.

నగరి




పుత్తూరు: వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు



నింద్ర: ఆర్డీవోకి చెక్కును అందజేస్తున్న తహసీల్దారు బాబు, కార్యాలయ అధికారులు



వడమాలపేట: కలెక్టర్‌కు నగదు అందిస్తున్న జ్యోతిలక్ష్మి

# వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**పుత్తూరు, న్యూస్‌టుడే:** కేరళ వరద బాధితులను ఆదుకోవడం మానవ ధర్మం అని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, వైఆర్‌సీ విభాగం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేరళ వరద బాధితులను ప్రతి ఒక్కరు తమవంతు సాయం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ సేవావిభాగం అధికారి అరుణకుమారి, వైఆర్‌సీ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ స్వాతి, డాక్టర్ లత, శివరామకృష్ణయ్య, పద్మలత, వేణుగోపాల్, ఉషారాణి, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

● **నింద్ర, న్యూస్‌టుడే:** కేరళ వరద బాధితుల కోసం నింద్ర తహసీల్దారు కార్యాలయ అధికారుల బృందం రైతుల వద్ద నుంచి రూ.1.33 లక్షల విరాళం సేకరించారు. ఆ నగదు చెక్కును సోమవారం చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు బాబు మాట్లాడుతూ.. సర్వస్వం కోల్పోయి వీధినపడిన బాధితులకు ఈ విరాళాన్ని సేకరించి ఇవ్వడంలో సంతృప్తిగా ఉందన్నారు. సహకరించిన రైతులు, కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఆర్ఐ రాజశేకర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

● **వడమాలపేట, న్యూస్‌టుడే:** కేరళ వరద బా[illegible]తులకు వడమాలపేట మండలం ఎస్వీపురం గ్రా[illegible]నికి చెందిన నెహ్రూయువజన సేవా సంఘం అ[illegible]రాలు జ్యోతిలక్ష్మి సోమవారం చిత్తూరు కలెక్టర్[illegible]లయం నందు కలెక్టర్ ప్రద్యుమ్నకి రూ.2[illegible] డిమాండ్ డ్రాఫ్ట్‌ను అందజేశారు. వరద బా[illegible] ఆదుకొనేందుకు మానవతా దృక్పథంతో చే[illegible] కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో[illegible] పభ్యులు నాదముని, వెంకమరాజు, చిట్టెమ్మ, పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## 10. Blood Donation Camp:

Under the aegis of NSS wing of the college, A Blood Donation camp was conducted on 11-09-2018, where 80 units of blood was collected, and 200 students were screened and about their blood groups, B-complex, Iron tablets, A-Vitamin tablets were distributed to the needy students.






# ఎస్ఆర్ఎస్ డిగ్రీ విద్యార్థుల రక్తదానం




ఎస్ఆర్ఎస్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పుత్తూరు: పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం రక్తదానం చేశారు. తిరుపతి రుయా ఆస్పత్రికి చెందిన మోడల్ బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో మంగళవారం కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు 50 మంది రక్తదానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఔచిత్యాన్ని విద్యార్థులకు వివరించారు. పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న రక్తదానం వల్ల ఆపదలో ఉన్నవారి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సుబ్బారెడ్డి, అరుణకుమారి, రుయా బ్లడ్ బ్యాంక్ అధికారి ఫాహీమ్, హెచ్‌డీఎఫ్‌సీ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్సీ కోఆర్డినేటర్ నరసింహులు, వైఆర్సీ కోఆర్డినేటర్లు స్వాతి, ఆర్ఆర్‌సీ కోఆర్డినేటర్ ప్రభాకర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

# విద్యార్థుల రక్తదానం




రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పుత్తూరురూరల్, సెప్టెంబరు 11: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా పాల్గొని 50 యూనిట్ల రక్తాన్ని బ్లడ్‌బ్యాంక్‌కు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జయప్రకాష్, ప్రిన్సిపాల్ కృష్ణయ్య, రుయా ఆస్పత్రి బ్లడ్‌బ్యాంక్ అధికారి ఫాహీం, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు అరుణకుమారి, సుబ్బారెడ్డి, డీఆర్‌సీ కో-ఆర్డినేటర్ నరసింహులు, వైఆర్‌సీ కో-ఆర్డినేటర్ స్వాతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి

# అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న

**పుత్తూరు, న్యూస్‌టుడే:** అన్నిదానాల్లో కన్నా రక్తదానం మిన్న అని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో రుయా ఆస్పత్రి మోడల్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భంగా ఎందరో సకాలంలో రక్తం అందక మృత్యువాత పడుతున్నారన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో నిల్వలు ఉంటే వారిని కాపాడవచ్చన్నారు. పుత్తూరు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జయప్రకాష్ మాట్లాడుతూ పుత్తూరు పరిసర కళాశాలల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రుయా రక్తనిధి కేంద్రానికి రక్తం యూనిట్లు ఇవ్వడంవల్ల పుత్తూరు ఆస్పత్రికి కొన్ని యూనిట్లు ఇస్తారన్నారు. కళాశాల యాజమాన్యం ముందుకువస్తే రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రతి విద్యార్థి రక్తదాతలుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ అరుణకుమారి, రుయా ఆస్పత్రి రక్తనిధి అధికారి డాక్టర్ ఫాహీమ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల డీఆర్‌సీ కో-ఆర్డినేటర్ డాక్టర్ నరసింహులు, అధ్యాపకులు డాక్టర్ స్వాతి, ప్రభాకర్ రావు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ పద్మలత, డాక్టర్ భాస్కర్‌రాజు, డాక్టర్ ధనంజయరెడ్డి, డాక్టర్ లత, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

## 11. Kishori Vikhasam:

Kishori Vikhasam programme was conducted at s v university senate hall tiruapti on 15-09-2018 for the welfare and health of school going childrens.





## 12. N.S.S Day Celebration:

N.S.S day was celebrated on 24.09.2018 on grand scale. In the meeting conducted to mark the occasion, Principal, Dr. K.Krishnaiah delivered the key note address asking the volunteers to motivate themselves to the cause of service to the nation. Winners in various competitions conducted on the occasion, were distributed prizes. To mark the occasion, activities like plantation, campus beautification and garbage lifting was conducted.




TIONAL SERVICE SCHEME
Govt.Degree College - Puttur
ECIAL CAMP PROGRAMME
24-09-2018
NATIONAL SERVICE SCHE
Govt.Degree & P.G College, P
NSS DAY CE BRATI



# Govt. Degree College, Puttur, Chittoor Dist.

## NSS Day Celebration on 24-09-2018

## సేవతో చైతన్యమే ఎన్ఎస్ఎస్ ధ్యేయం

పుత్తూరురూరల్, సెప్టెంబరు 24: సేవ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబరు 24న సోమవారం నుంచి వారం రోజుల పాటు పుత్తూరులోని కల్యాణపురంలో జరిగే ప్రత్యేక శిబిరంలో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు సుబ్బారెడ్డి, అరుణకుమారి, సురేష్‌బాబు, సాయి వెంకటేష్, నరసింహులు, పద్మలత, ఉషారాణి, వెంకటకృష్ణయ్య, స్వాతి పాల్గొన్నారు.

**● శేషాచలలో..**

శేషాచల కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేని పురస్కరించుకుని సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణయ్య

సమాజానికి సేవ చేసే దృక్పథాన్ని విద్యార్థులు అవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ కె.ఎల్.ఎన్.మూర్తి, డైరెక్టర్లు భాస్కరన్, లక్ష్మినారాయణ, కరస్పాండెంట్ రమణ, మహేష్ పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

**గొల్లపల్లి(పుత్తూరు), న్యూస్‌టుడే:** విద్యార్థులు సేవా, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం జాతీయ సేవా పథకం(జాసేప) దినోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కళ్యాణపురం ఎస్సీ కాలనిలో వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు గొల్లపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ మాధవయ్య గొల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. శేషాచల డిగ్రీ కళాశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాసేప అధికారులు డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ సుబ్బారెడ్డి, శ్రీప్రకాష్, ఎంఈవో తిరుమలరాజు, శేషాచల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తమరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతి వెలిగిస్తున్న అధికారిణి అరుణకుమారి

Govt. Degree College, Puttur, Chittoor Dist.

NSS Day Celebration on 24-09-2018

చిత్తూరు | మంగళవారం |
సెప్టెంబర్ | 25 | 2018

## మన నగరి

# సామాజిక సేవలో భాగస్వాములు అవుదాం

పుత్తూరు: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవాగుణాన్ని ఎన్ఎస్ఎస్ పెంపొందిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్యవంతం చేసే బాధ్యతను ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వీకరించాలన్నారు. యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొనేందుకు, వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ శిబిరం దోహదం చేస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలోని కళ్యాణపురం ఎస్టీ కాలనీలో వారం పాటు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అధ్యాపకులు పద్మలత, సురేష్‌బాబు, ఉషారాణి, స్వాతి, నరసింహులు పాల్గొన్నారు.



పుత్తూరు ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య



వడమాలపేట : సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

నేడు ఎన్ఎస్ఎస్ దినోత్సవం

# సామాజిక సేవలతో విద్యార్థుల్లో చైతన్యం





సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు

కథనం పుత్తూరు రూరల్

## విస్తరిస్తున్న జాతీయ సేవా పథక సేవలు

విద్యార్థి దశ నుంచే సామాజిక సేవాతత్వం అలవర్చాలన్న మహోన్నతమైన ఆశయంతో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం విద్యార్థుల చైతన్యంతో విరాజిల్లుతోంది. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలనే సంకల్పంతో గాంధీజీ శత జయంతి సందర్భంగా 1969సెప్టెంబరు 24న విశ్వవిద్యాలయాల్లో ఈ జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.కళాశాలల్లో విద్యార్థుల ద్వారా సేవా కార్యక్రమాలు, సందర్భోచితంగా అవగాహన ర్యాలీలను నిర్వహిస్తున్నారు.ఎన్ఎస్ఎస్ విభాగాల కార్యకలాపాల నిర్వహణకు సమన్వయకర్తలను నియమించారు.ఎన్ఎస్ఎస్ క్యాంపుల పేరుతో విద్యార్థుల్లో సామాజిక చైతన్యం కలిగిన వారిని ఎంపిక చేసి వలంటీర్లుగా నియమించి వారితో గ్రామ గ్రామాన సామాజిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.వీధుల్లో చెత్తను తొలగించడం, మొక్కలు నాటడం, సామాజిక సర్వేలు నిర్వహించడం, అవగాహన ర్యాలీలు, రక్తదానాలు వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. వలంటీర్ల సేవలను ప్రభుత్వం గుర్తిస్తూ ఉన్నత విద్యలో వారికి ఐదు శాతం సీట్లను కేటాయిస్తున్నారు.

### గ్రామాల్లో చైతన్యం



ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు రక్తదానం చేయడం, మొక్కలు నాటడం, సామాజిక సేవలపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం చేస్తున్నాం. విద్యార్థుల సేవకు నిదర్శనంగా వారికి సర్టిఫికెట్లు అందిస్తున్నాం.

- ఎ.అరుణకుమారి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, పుత్తూరు

### ప్రజలతో మమేకం



కళాశాలల తరఫున గ్రామాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంతో వారితో ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు ప్రజల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం చెప్పుకోలేనిది.

- విష్ణు, ఎమ్మెస్సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పుత్తూరు.

### కళాశాలల్లో విస్తృతంగా సేవలు



విశ్వ విద్యాలయాల ఆధ్వర్యంలో అన్ని కళాశాలల్లో వలంటీర్ల ద్వారా సేవా కార్యక్రమాలను పటిష్టవంతంగా నిర్వహిస్తున్నాం. అలాగే వారిలో నైపుణ్యత అంచనాగా వివిధ రంగాల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్నాం.

- రవి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘ అధ్యక్షుడు, చిత్తూరు జిల్లా.

### ఇదే స్ఫూర్తితో కొనసాగుతాం



ఎన్ఎస్ఎస్ నేర్పిన సేవా దృక్పథంతో భవిష్యత్‌లో కూడా వీలైనంత వరకు సామాజిక సేవలు కొనసాగిస్తాం.వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడంలో సామాజిక కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయి.

- భువనేశ్వరి, బీఎస్సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పుత్తూరు.

### ఒకే కుటుంబంలా మెలిగాం



సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లోనే ఆ కొద్దిరోజులు అక్కడే వుండేవాళ్లం. విద్యార్థులందరూ కలిసి ఒక కుటుంబంలా మెలగడం ఆనందాన్నిచ్చింది.

- స్వర్ణ, బీఫార్మసీ, శేషాచల ఫార్మసీ కళాశాల,పుత్తూరు

### ఆనందంగా ఉంది



సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు మాలో ఆనందాన్ని, సమాజం పట్ల అవగాహనని కలిగిస్తున్నాయి. కొన్ని రోజుల పాటు గ్రామాల్లోనే పని చేయడం కొత్త అనుభూతిని కలిగిస్తోంది.

- వరలక్ష్మి, బీఎస్సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పుత్తూరు.








రీజినల్ సైన్స్ సెంటర్‌లోని కొన్ని నమూనాలు

www.andhrajyothy.com ఆంధ్రజ్యోతి

నేడు ఎన్ఎస్ఎస్ దినోత్సవం

# సామాజిక సేవలతో విద్యార్థుల్లో చైతన్యం





కథనం పుత్తూరు రూరల్

## విస్తరిస్తున్న జాతీయ సేవా పథక సేవలు

విద్యార్థి దశ నుంచే సామాజిక సేవాతత్వం అలవర్చాలన్న మహోన్నతమైన ఆశయంతో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం విద్యార్థుల చైతన్యంతో విరాజిల్లుతోంది. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలనే సంకల్పంతో గాంధీజీ శత జయంతి సందర్భంగా 1969సెప్టెంబరు 24న విశ్వవిద్యాలయాల్లో ఈ జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.కళాశాలల్లో విద్యార్థుల ద్వారా సేవా కార్యక్రమాలు, సందర్భోచితంగా అవగాహన ర్యాలీలను నిర్వహిస్తున్నారు.ఎన్ఎస్ఎస్ విభాగాల కార్యకలాపాల నిర్వహణకు సమన్వయకర్తలను నియమించారు.ఎన్ఎస్ఎస్ క్యాంపుల పేరుతో విద్యార్థుల్లో సామాజిక చైతన్యం కలిగిన వారిని ఎంపిక చేసి వలంటీర్లుగా నియమించి

### గ్రామాల్లో చైతన్యం



ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు రక్తదానం చేయడం, మొక్కలు నాటడం, సామాజిక సేవలపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం చేస్తున్నాం. విద్యార్థుల సేవకు నిదర్శనంగా వారికి సర్టిఫికెట్లు అందిస్తున్నాం.

- ఎ.అరుణకుమారి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ , పుత్తూరు

### ప్రజలతో మమేకం



కళాశాలల తరపున గ్రామాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంతో వారితో ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు ప్రజల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం చెప్పుకోలేనిది.

- విష్ణు, ఎమ్మెస్సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పుత్తూరు.



## 13. N.S.S. Special Camping programme:

A Special Camping programme from 24-09-2018 to 30-09-2018 was conducted at kalyana puram Sc colony (unit- II) of Narayanavanam Mandal. 45 volunteers Participated in the camp. A range of different activities like socio-economics survey, interaction with aged people, SHG women, Youth of the village and children of the host school were taken up. Campus cleaning, beautification of the village, plantation activity, mending the path ways were conducted during the programme. Various competition where conducted to the students and prize were distributed to the students by Principal (FAC), Dr. K.Krishnaiah, NSS P.O's Sri. R.V. Subba Reddy and Dr. M. Aruna Kumari other staff member participated in the programme.




NATIONAL SERVICE
Degree

# Govt. Degree College, Puttur, Chittoor Dist.

## NSS Day Celebration on 24-09-2018

## సేవతో చైతన్యమే ఎన్ఎస్ఎస్ ధ్యేయం




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణయ్య

పుత్తూరురూరల్, సెప్టెంబరు 24: సేవ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబరు 24న సోమవారం నుంచి వారం రోజుల పాటు పుత్తూరులోని కల్యాణపురంలో జరిగే ప్రత్యేక శిబిరంలో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు సుబ్బారెడ్డి, అరుణకుమారి, సురేష్‌బాబు, సాయి వెంకటేష్, నరసింహులు, పద్మలత, ఉషారాణి, వెంకటకృష్ణయ్య, స్వాతి పాల్గొన్నారు.

**● శేషాచలలో..**

శేషాచల కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేని పురస్కరించుకుని సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే దృక్పథాన్ని విద్యార్థులు అవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఛైర్మన్ కె.ఎల్.ఎన్.మూర్తి, డైరెక్టర్లు భాస్కరన్, లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ రమణ మహేష్ పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

**గొల్లపల్లి(పుత్తూరు), న్యూస్‌టుడే:** విద్యార్థులు సేవా, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం జాతీయ సేవా పథకం(జా సేప) దినోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కళ్యాణపురం ఎస్సీ కాలనిలో వారం రోజులు ... పేర్కొన్నారు.



# సేవతో చైతన్యమే ఎన్ఎస్ఎస్ ధ్యేయం

పుత్తూరురూరల్, సెప్టెంబరు 24: సేవ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబరు 24న సోమవారం నుంచి వారం రోజుల పాటు పుత్తూరులోని కల్యాణపురంలో జరిగే ప్రత్యేక శిబిరంలో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు సుబ్బారెడ్డి, అరుణకుమారి, సురేష్‌బాబు, సాయి వెంకటేష్, నరసింహులు, పద్మలత, ఉషారాణి, వెంకటకృష్ణయ్య స్వాతి పాల్గొన్నారు.

**● శేషాచలలో..**

శేషాచల కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేని పురస్కరించుకుని సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే దృక్పథాన్ని విద్యార్థులు అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఛైర్మన్ కె.ఎల్.ఎన్.మూర్తి, డైరెక్టర్లు భాస్కరన్, లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ రమణ, మహేష్ పాల్గొన్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణయ్య

# సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

**గొల్లపల్లి(పుత్తూరు), న్యూస్‌టుడే:** విద్యార్థులు సేవా, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం జాతీయ సేవా పథకం(జాసేప) దినోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కళ్యాణపురం ఎస్సీ కాలనీలో వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు గొల్లపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ మాధవయ్య గొల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. శేషాచల డిగ్రీ కళాశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాసేప అధికారులు డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ సుబ్బారెడ్డి, శ్రీప్రకాష్, ఎంఈవో తిరుమలరాజు, శేషాచల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తమరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతి వెలిగిస్తున్న అధికారిణి అరుణకుమారి




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కృష్ణయ్య



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

# సామాజిక సేవను బాధ్యతగా గుర్తించాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు సేవా కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా గుర్తించాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొరపాటి కృష్ణయ్య పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా విభాగం విద్యార్థులు స్థానిక కళ్యాణపురం పంచాయతీలో వారం రోజుల పాటు శ్రమదానం నిర్వహించారు. ఆదివారం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్‌ఎస్‌ఎస్ అధికారిగా 18 సంవత్సరాలు పనిచేసినట్లు చెప్పారు. జాతీయ సేవా విభాగంలో ఉన్న విద్యార్థులు గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. జాతీయ సేవా విభాగం ప్రారంభ సమయంలో 40 వేల మంది వలంటీర్లు ఉంటే నేడు 5 లక్షలకు పైగా వలంటీర్లు పనిచేస్తున్నారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ కేంద్రంగా పనిచేస్తున్న వలంటీర్లు రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో ఎవరికి రక్తం కావాలన్నా స్వచ్ఛందంగా అందిస్తున్నట్లు చెప్పారు. సేవాభావం కలిగిన విద్యార్థులే ఇందులో ఉన్నారన్నారు. ముఖ్యఅతిథి కడప జిల్లా రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకృతి సేద్యంపై దృష్టి సారించేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పశువుల పేడ, గోమూత్రతో పంటలను పంటల్లో చీడల నివారణకు వాడుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి అరుణకుమారి, విశ్రాంత అధ్యాపకుడు శరత్‌చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవతో

# ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి



**ఎన్ ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులతో అధ్యాపకులు**

పుత్తూరురూరల్, సెప్టెంబరు 30:విద్యార్థులు సామాజిక సేవ చేస్తూ
ప్రజల చైతన్యం తీసుకురావాలని తిరుపతి వ్యవసాయ సహాయ సం
చాలకులు సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. ఆదివారం గోవిందపా
ళెంలో వారం రోజుల పాటు జరిగిన ఎన్ ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ము
గింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ
విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు కళాశాల స్థాయినుంచే అలవర్చు
కోవాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్
కృష్ణయ్య మాట్లాడుతూ వారంరోజుల పాటు విద్యార్థులు నిస్వార్థ
సేవ చేస్తూ గ్రామీణులతో మమేకమయ్యారని పేర్కొన్నారు. సేవను
దైనందిన జీవితంలో కేవలం ఒక బాధ్యతగా అలవరచుకోవాలని కో
రారు. స్వచ్ఛందంగా విద్యార్థులు గ్రామాల్లో ఉండి శుభ్రత, అవగాహన
ర్యాలీలు, సామాజిక సర్వేలు నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చే
శారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ అరుణకుమారి, జీసీటీఏ
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,శరత్ చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## 14. PRD Selection 2018:

Eight best NSS Volunteers were selected and deputed for PRE Republic Day parade selection Test 2018 at S.V. University on 08-11-2018.

### వరలక్ష్మికి అరుదైన అవకాశం



**పుత్తూరు, న్యూస్‌టుడే:** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి అరుదైన అవకాశం దక్కినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొరపాటి కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో ఈనెల 12వ తేదీ జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి రామచంద్ర, రీజనల్ కో-ఆర్డినేటర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రీరిపబ్లిక్‌డే పెరేడ్ సెలక్షన్లు నిర్వహించారన్నారు. ఈ ఎంపికల్లో విద్యార్థిని వరలక్ష్మి ఎంపికైనట్లు తెలిపారు. 2019 ఢిల్లీలో జనవరి 26వ తేదీ జరిగే కార్యక్రమానికి అవకాశం దక్కిందన్నారు. వీరికి ఈనెల 24వ తేదీ నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు 10 రోజులు పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అరుణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 15. Aids Awareness Rally:

To mark the world AIDs day, on 01-12-2018 a massive rally with NSS volunteers and other students was conducted. NSS volunteers visited the streets of the town raising slogans to create awareness about the manace of AIDs, during launching the rally Principal, NSS Po's and other members of the faculty participated in the occasion.






## 15. NSS Youth Festival

NSS Youth Festival 2018 was conducted at S V University Tirupati by NSS wing of S V University under the leadership of NSS coordinator Dr.N Padmanabham. Diffent competitions like essay writing, Elocution, Rangoli, Music, Dance, Mono Action and Mimicry were conducted.N SS volunteers and NSS programme officer Dr M Arunakumari participated in the youth festival.




NATIONAL SERVICE
Sri Venkateswara U
TIRUPATI - 517 502
NSS YOUTH FES
on 10th December, 20
Venue: NSS Bhavan, S.V.University,

# ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌కు వరలక్ష్మి

పుత్తూరు: గుంటూరు నగరంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌కు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (బీజెడ్సీ) తృతీయ సంవత్సరం విద్యార్థిని వరలక్ష్మి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన పోటీల్లో వరలక్ష్మి ఫోక్ సాంగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్స్‌కు ఎంపికైనట్లు వివరించారు. విద్యార్థిని వరలక్ష్మి కళాశాలలోని ఎన్ఎస్ఎస్-2లో రాణిస్తున్న సందర్భంగా యూనిట్ అధికారి డాక్టర్ ఎం.అరుణకుమారిని అభినందించారు. ఇదే ఒరవడితో యూత్ ఫెస్టివల్‌లో రాణించి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



వరలక్ష్మిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ కృష్ణయ్య

# రాష్ట్రస్థాయి యూత్ పెస్టివల్‌కు వరలక్ష్మి



విద్యార్థిని వరలక్ష్మిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య

**పుత్తూరు, న్యూస్‌టుడే:** రాష్ట్ర స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ యూత్ పెస్టివల్‌కు పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వర లక్ష్మి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొరపాటి కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఎస్వీ యూనివర్సి టీలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో సోలో సాంగ్‌లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈనెల 13, 14 తేదీల్లో గుంటూరులోని నాగార్జున యూనివ ర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి ఎన్‌ఎస్‌ఎస్ యూత్ పెస్టివల్స్‌కు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ చూపి కళాశాల పేరును ఇనుమడింపజేయా లని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా విభాగం-2 అధికారిణి అరుణకుమారిని అభినందించారు.

## 17. National Voters Day:

A meeting was conducted on National Voter Day with NSS Volunteers and enlightened all the students about the importance of National Voter Day on 25-01-2018 and a Rally also conducted to promote the votes in students on National Voter Day.











.. పుత్తూరు: కార్వేటినగరం రోడ్డులో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం..పుత్తూరు: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్ల







పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.. పుత్తూరు: ఎస్వీపీసెట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు.. పు

## 18. Republic Day:

Our volunteers played a key role in celebrating the Independence Day in the college. After hoisting the National flag, Principal Dr.K.Krishnaiah delivered a key note address to mark the occasion. Prizes were distributed to the winners in different competitions conducted for the occasion. Some of our volunteers recited N.S.S songs. Our volunteers contributed their might in the smooth conducting of the celebration and in maintaining discipline on the campus during the occasion.







# Govt. Degree College, Puttur, Chittoor Dist.

## Republic Day Celebration on 26-01-2019



పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



బాబు, వేదవ్యాస, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో సుధాకర్, వేణుగోపాల్, డి.భాస్కర్, భాస్కర్‌రాజు, కృష్ణయ్య, సాయి వెంకటేష్, వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు. హిమజ విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ సురేంద్రరాజు, నిషిధరాజు, ప్రసాద్, శ్రీధర్ తదితరులు

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం -

**18. College Day Celebrations:**

NSS volunteers played very active role during the college day celebration held on 13-04-2018. They contributed their best in maintaining the discipline during the celebration. Certificates were given to the best volunteers and prizes were distributed to the NSS volunteers who emerged winners in various competitions conducted in view of the college day celebration.





# గమన మార్గం గమ్యాన్ని నిర్దేశిస్తుంది

## డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు




**ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు**

పుత్తూరురూరల్, మార్చి 16: విద్యార్థి ఎంచుకునే గమన మార్గం గమ్యాన్ని నిర్దేశిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు తెలిపారు. శనివారం కళాశాలలో 36వ వార్షికోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని వివరించారు. విద్యార్థులు నిరంతరం గ్రంథపఠనం, వ్యాయామం చేయడం వలన ఏకాగ్రతతో పాటు జ్ఞానం సిద్ధిస్తుందని తెలిపారు. మంచి ఆలోచన విధానంతో మహనీయులు కావొచ్చని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ సమస్యలను వివిధ కోణాల్లో ఆలోచించే క్రియాత్మక విశ్లేషణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన సాధన మార్గం ద్వారా విద్యతో పాటు జీవన నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పిమ్మట నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖ మిమిక్రీ, ఇంద్ర జాలికులు విజయకుమార్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘ నాయకులు రోశయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.